"బాలకులు మరియు యజమానులు అనే స్థితి యొక్క నషాలో ఉండేందుకు మనసుకు రాజుగా అవ్వండి"

ఈ రోజు విశ్వానికి యజమాని అయిన తండ్రి తమ నలువైపులా ఉన్న యజమానులు మరియు బాలకులు అయిన పిల్లలను చూస్తున్నారు. మీరు బాలకులు కూడా, అలాగే యజమానులు కూడా. విశ్వానికి యజమానులుగానైతే భవిష్యత్తులో అవుతారు కానీ తండ్రి యొక్క సర్వ ఖజానాలకు యజమానులుగా ఇప్పుడే ఉన్నారు. విశ్వ రాజ్యాధికారులుగా భవిష్యత్తులో అవుతారు కానీ స్వరాజ్యాధికారులుగా ఇప్పుడే ఉన్నారు, అందుకే మీరు బాలకులు కూడా మరియు యజమానులు కూడా. ఇద్దరూ కదా! బాలకులము అన్న నషా అయితే సదా ఉండనే ఉంటుంది. బాప్ దాదా చూసారు - బాలకులము అన్న నషా అయితే ఇమర్జ్ రూపంలోనైనా, మర్జ్ రూపంలోనైనా మెజారిటీలో ఉంటుంది ఎందుకంటే స్మృతిలో కూర్చున్నప్పుడు కూడా ఏ స్మృతి ఉంటుంది? బాబా. 'బాబా' అని ఇలా ఆలోచించటము లేక అనటము అంటే పిల్లలు కాబట్టే కదా బాబా అని అంటారు. మరియు సత్యమైన సేవాధారులు ఎవరైతే ఉంటారో, వారి నోటి నుండి పదే-పదే ఏమి వెలువడుతుంది? బాబా ఇది చెప్పారు, బాబా ఇలా అంటారు. మొత్తం రోజంతటిలో చెక్ చేసుకున్నట్లయితే - ఎన్ని సార్లు 'బాబా-బాబా' అన్న మాటను సేవలో ఉపయోగిస్తూ ఉంటారు? కానీ 'బాబా' అన్న మాటను రెండు రకాలుగా అనేవారు ఉన్నారు. ఒకరేమో హృదయముతో 'బాబా' అని అంటారు, మరొకరు జ్ఞానం యొక్క బుద్ధితో అంటారు. ఎవరైతే హృదయముతో 'బాబా' అని అంటారో వారికి హృదయములో సదా సహజంగా బాబా నుండి ప్రత్యక్ష ప్రాప్తిగా సంతోషము మరియు శక్తి లభిస్తాయి. మరియు ఎవరైతే కేవలము బుద్ధి మంచిగా ఉన్న కారణంగా జ్ఞానమనుసారంగా 'బాబా-బాబా' అని అంటారో వారికి ఆ సమయానికి అలా అనటం వలన స్వయానికి కూడా సంతోషం కలుగుతుంది మరియు వినేవారికి కూడా ఆ సమయానికి సంతోషం కలుగుతుంది, మంచిగా అనిపిస్తుంది కానీ సదాకాలానికి హృదయములో సంతోషము మరియు శక్తి - ఈ రెండూ సదా ఉండవు, ఒక్కోసారి ఉంటాయి, ఒక్కోసారి ఉండవు, ఎందుకు? హృదయముతో 'బాబా' అని అనలేదు. కావున బాప్ దాదా చూసారు - బాలకులము అన్న నిశ్చయము అందరికీ ఉంది, కానీ నషా ఒక్కోసారి ఉంటుంది, ఒక్కోసారి ఉండటం లేదు. మేము బాబాకు చెందినవారము - ఈ నిశ్చయము ఉండటంలో మెజారిటీ బాగానే ఉన్నారు. మీరు ఎలాగూ బాలకులే కానీ కేవలం బాలకులు మాత్రమే కాదు, బాలకులు మరియు యజమానులు కూడా. డబుల్.

యజమానత్వము అంటే - ఒకటి, స్వరాజ్యాధికారీ యజమానులు మరియు రెండవది, తండ్రి యొక్క సర్వ ఖజానాలకు యజమానులు, ఎందుకంటే సర్వ ఖజానాలను 'నా వారసత్వము' అంటూ మీవిగా చేసుకుంటారు. దాత అయితే తండ్రే కానీ ఆ వారసత్వానికి మీరే యజమానులు అంటూ తండ్రి ఇచ్చారు. మరి ఈ వారసత్వం అందరికీ లభించిందా? కొందరికి తక్కువగా, కొందరికి ఎక్కువగా అయితే లభించలేదు కదా? అందరికీ ఒకే విధంగా లభించింది కదా? లేక ఒకరికి ఒక కోటి మరియు ఇంకొకరికి పది కోట్లు లభించాయి అన్నట్లు అయితే కాదు కదా? ఎందుకంటే తండ్రి ఖజానాలు అనంతమైనవి. ఎంతమంది పిల్లలు ఉన్నా కానీ తండ్రి ఖజానాలు అనేవి పంచడం వలన తక్కువయ్యేవి కావు. తెరిచి ఉన్న సంపన్న భాండాగారము ఉంది కావున తండ్రి ఎవరికైనా తక్కువ ఎందుకు ఇవ్వాలి! ఉన్నదే పిల్లల కోసమన్నప్పుడు కొందరికి ఎక్కువగా, కొందరికి తక్కువగా ఎందుకు ఇవ్వాలి! కనుక ఒకటేమో తండ్రి వారసత్వానికి అధికారులైన యజమానులు మరియు రెండు స్వరాజ్యానికి యజమానులు. మరి స్వరాజ్యం లభించిందా? రెండింటికీ యజమానులేనా? పక్కాయే కదా? మరి యజమానులుగా ఉంటూ ఎంత సమయము నడుస్తున్నారు? స్వరాజ్యం మా జన్మ సిద్ధ అధికారము అని అంటారు కూడా. అలానే అంటారు కదా లేదా అది మహారథులకు జన్మ సిద్ధ అధికారము, మాకు మాత్రం కొద్దిగానే ఉంటుంది అని అంటారా? స్వరాజ్యం యొక్క అధికారము అందరికీ లభించిందా లేక కొద్ది-కొద్దిగానే లభించిందా? ఈ విషయంలో పూర్తిగా దృఢంగా ఉండండి. కనుక చెక్ చేసుకోండి - స్వయం యొక్క సర్వ కర్మేంద్రియాలు ఆజ్ఞానుసారంగా ఉన్నాయా? కర్మేంద్రియాలు అనేవి స్వరాజ్యాధికారీ పిల్లలైన మీకు కర్మచారులు కదా? అవి యజమానులైతే కాదు కదా? మీరు యజమాని, అంతేనా? లేక కర్మచారులు యజమానులుగా మరియు మీరు కర్మచారులుగా అయిపోతారా?

బాప్ దాదా చూసారు - పిల్లల స్థితిలో అన్నింటికంటే ఎక్కువగా యజమానత్వాన్ని మరపింపజేసేది మరియు

ఎప్పటికప్పుడు రాజును తన వశం చేసుకునేది - మనస్సు. అందుకే తండ్రి ఇచ్చిన మంత్రము కూడా మన్మనాభవ. తన్ మనాభవ, ధన్ మనాభవ లేక బుద్ధి మనాభవ కాదు. మన్మనాభవ. మనస్సు తన ప్రభావాన్ని చూపిస్తుంది. మనసు వశములోకి వచ్చేస్తారు. చూడండి, ఏదైనా చిన్నపాటి వ్యర్థ విషయమైనా లేక వ్యర్థ వాతావరణమైనా లేక వ్యర్థ దృశ్యమైనా, వీటన్నింటి ప్రభావము ముందుగా దేనిపై పడుతుంది? మనసుపై ప్రభావము పడుతుంది కదా, ఆ తర్వాత బుద్ధి దానికి సహాయోగాన్ని ఇస్తుంది. ఒకవేళ మనను మరియు బుద్ధి ఇక అదే దిశలో నడుస్తూ ఉన్నట్లయితే, సంస్కారం తయారవుతుంది. ఇప్పుడు కూడా మిమ్మల్ని మీరు చెక్ చేసుకోండి - నాలో వ్యర్థ సంస్కారము ఏదైతే ఉందో అది ఎలా తయారైంది? ఒకవేళ ఎవరిలోనైనా చిన్న విషయానికే సెకెండులో మనసులో ఫీలింగ్ వచ్చే సంస్కారం ఉందంటే, ఆ సంస్కారము తయారైంది ఎలా? ఇంకా ఏమంటారంటే - ఇలా అవ్వాలని అనుకోము, ఇలా అవ్వకూడదని ఆలోచిస్తాము కూడా, కానీ అలా అయిపోతుంది. దీనినే సంస్కారానికి వశము అని అంటారు. కొందరికి కాసేపటిలోనే మనను కుంగిపోతుంది, కొద్దిగా ఏదైనా చూసారు, విన్నారు అంటే మనసు కుంగిపోతుంది. అప్పుడు ఒకవేళ ఎవరైనా, ఏమైంది అని అడిగితే ఏమంటారు? ఏం లేదు, ఇది నా సంస్కారము, అదే బాగైపోతుందిలే, సంస్కారమే అని అంటారు. కానీ అది తయారైంది ఎలా? మనను మరియు బుద్ధి ఆధారంగా సంస్కారము తయారైంది. అలాగే బ్రాహ్మణ సంస్కారాలు కానటువంటి రకరకాల సంస్కారాలు ఉంటాయి. బాప్ దాదా అనుకుంటారు, మీరు ఎవరు అని ఎవరినైనా అడిగితే ఏమంటారు? బ్రహ్మాకుమారులు లేక బ్రహ్మాకుమారీలు అని అంటారు. మరి బ్రహ్మా పిల్లలు ఎవరైనట్లు? బ్రాహ్మణులు. కానీ వ్యర్థ సంస్కారాలకు వశమైనప్పుడు ఆ సమయములో బ్రహ్మాకుమారులా, బ్రాహ్మణులా లేక క్షత్రియులా? ఆ సమయములో మీరెవరు? ఇలా కాదు, ఈ విధంగా కాదు... అని ఒకవేళ మీతో మీరు యుద్ధము చేసుకుంటుంటే మీరు బ్రాహ్మణులా లేక క్షత్రియులా? చాలామంది పిల్లలు అంటారు, రెండు రోజుల నుండి నా మనసులో సంతోషము మాయమైపోయింది, ఎందుకో తెలియదు? ఎందుకు అనేది వారికి లోపల తెలుసు కానీ బయటకు మాత్రం ఎందుకో తెలియదు అని అంటారు! మరి ఆ రెండు రోజులు బ్రాహ్మణులా లేక క్షత్రియులా? సంతోషం మాయమైపోయినవారు బ్రాహ్మణులా? మరి ఒక్కోసారి క్షత్రియులుగా, ఒక్కోసారి బ్రాహ్మణులుగా అవుతున్నారా? అందరూ - మేము యజమానులము అని అన్నారు కదా, మరి ఆ సమయములో మీరు ఏమిటి? యజమానులా లేక పరవశులా?

కావున బాప్ దాదా చూసారు - యజమానత్వాన్ని కదిలించేది విశేషంగా మనస్సు. మీరు స్వరాజ్య అధికారులైన రాజులు, మనస్సు మీ మంత్రి. లేక మనస్సు యజమాని మరియు మీరు మంత్రా? మీరే రాజు కదా, మనస్సు అయితే రాజు కాదు కదా? అది మంత్రి, సహయోగి. కావున మనస్సుపై యజమానత్వము అనేది సదా ఉండాలి, అప్పుడే స్వరాజ్యాధికారి అని అంటారు. లేదంటే ఒక్కోసారి అధికారులుగా, ఒక్కోసారి ఆధీనులుగా ఉంటారు. దీనికి కారణమేమిటి? ఎందుకని పరివర్తన జరగటం లేదు? ఇది అర్థం చేసుకుంటారు కూడా, అయినా సంస్కారానికి వశమైపోతారు, అందుకే మొదట మనస్సును కంట్రోల్ చేసుకోండి. మేము రాజు అని అంటారు కానీ రాజు అంటే రూలింగ్ పవర్ (పరిపాలన శక్తి) కలవారు అని అర్థము. ఒకవేళ పేరేమో రాజు కానీ పరిపాలనా శక్తి లేకపోతే వారి పరిస్థితి ఎలా ఉంటుంది? వారి రాజ్యం నడుస్తుందా? నడవదు. కనుక పరిపాలనా శక్తి ఎంత శాతం వచ్చింది - ఇది చెక్ చేసుకోండి.

ఒక పొరపాటు చాలా ఎక్కువ చేస్తుంటారు, దాని కారణంగా కూడా సంస్కారాలపై విజయాన్ని పొందలేకపోతారు, చాలా సమయం పడుతుంది. రేపటి నుండి చెయ్యము అని అనుకుంటారు కానీ ఆ రేపు వచ్చేసరికి ఈ రోజు కన్నా రేపటి విషయం పెద్దదైపోతుంది. అప్పుడు ఏమంటారంటే - నిన్నటిది చిన్న విషయం కదా, ఈ రోజుది చాలా పెద్ద విషయము, అది పెద్ద విషయమైన కారణంగా ఏదో కాస్త జరిగింది, తర్వాత సరి చేసేస్తానులే - ఇలా అంటూ పెద్దవారికి మరియు తమ హృదయానికి ఓదార్పును ఇచ్చుకుంటారు. ఈ విధంగా ఓదార్పును ఇచ్చుకుంటూ గడిపేస్తారు, కానీ ఇది ఓదార్పు కాదు, ఇది మోసము. ఆ సమయములో కాసేపటి కోసం స్వయానికి మరియు ఇతరులకు - అంతే, ఇప్పుడిక బాగైపోతాము అని ఓదార్పును ఇవ్వటం అంటే అది స్వయాన్ని మోసము చేసుకునే అలవాటును దృఢంగా చేసుకుంటున్నట్లు. అది ఆ సమయంలో అర్థం కాదు కానీ ఎప్పుడైతే ప్రాక్టికల్ గా మోసపోతారో అప్పుడు - అవును, ఇది మోసమే అని అర్థం చేసుకుంటారు. కనుక పొరపాటు ఏమి చేస్తున్నారు? చిన్నవారైనా లేక పెద్దవారైనా ఒకరికొకరు శిక్షణను ఇచ్చుకునేటప్పుడు ఏమంటారు? ఇది నా స్వభావము, నా సంస్కారము అని అంటారు, కొందరికి ఫీలింగ్ యొక్క సంస్కారము, కొందరికి పక్కకు తప్పుకునే సంస్కారము, కొందరికి పదే-పదే పరచింతన చేసే సంస్కారము, కొందరికి పరచింతన వినే సంస్కారము, ఇలా రకరకాలుగా ఉంటాయి, వాటి గురించైతే తండ్రి కంటే ఎక్కువ మీకే తెలుసు. కానీ బాప్ దాదా ఏమంటారంటే - దేనినైతే మీరు నా సంస్కారము అని అన్నారో అది మీదా? అది ఎవరిది?

(రావణుడిది) మరి నాది అని ఎందుకన్నారు? ఎప్పుడూ కూడా, ఇవి రావణుడి సంస్కారాలు అని అనరు. నా సంస్కారాలు అనే అంటారు. ఈ 'నాది' అన్న పదమే పురుషార్థాన్ని ఢీలా చేస్తుంది. ఈ రావణుడి వస్తువును లోపల ఎందుకు దాచిపెట్టుకున్నారు? లోకులైతే రావణుడిని హతమార్చిన తర్వాత కాల్చేస్తారు, కాల్చేసిన తర్వాత ఏదైతే మిగులుతుందో దానిని నీటిలో కలిపేస్తారు, కానీ మీరు దానిని నాదిగా చేసుకుని మీ వద్ద అట్టి పెట్టుకున్నారు! మరి ఎక్కడైతే రావణుడి వస్తువు ఉంటుందో అక్కడ అశుద్ధతతో పాటు శుద్ధ సంస్కారము కలిసి ఉంటుందా? మరియు ఈ రాజ్యం ఎవరిది? అశుద్ధతది. శుద్ధత యొక్క రాజ్యమైతే కాదు కదా! కావున రాజ్యం అశుద్ధతది మరియు మీరు బంగారాన్ని మరియు వజ్రాలను సంభాళించి పెట్టుకున్నట్లుగా అశుద్ధమైన వస్తువును మీ వద్ద సంభాళించి పెట్టుకున్నారు. అందుకే అశుద్ధతకు మరియు శుద్ధతకు, రెండింటికీ యుద్ధము జరుగుతుంటుంది, కనుక పదే-పదే బ్రాహ్మణుల నుండి క్షత్రియులుగా అవుతారు. నా సంస్కారము ఏమిటి? తండ్రి సంస్కారమే నా సంస్కారము, అందులోనూ విశేషంగా విశ్వ కళ్యాణకారి, శుభచింతనధారి. అందరి పట్ల శుభభావన, శుభకామనధారి. ఇవి నా అసలైన సంస్కారాలు. మిగిలినవి నావి కావు. మరియు లోపల దాగి ఉన్న ఈ అశుద్ధత ఉంది కదా, ఇదే సంపూర్ణంగా శుద్ధంగా అవ్వటంలో విఘ్నం వేస్తుంది. అందుకే తయారవ్వాలని అనుకుంటారు, లక్ష్యాన్ని పెట్టుకుంటారు కానీ ప్రాక్టికల్ లోకి వచ్చేసరికి తేడా వచ్చేస్తుంది.

మెజారిటీ ఆలోచించారు, చాలా మంది సంకల్పం కూడా చేసారు, వ్రాసారు కూడా - ఈ డైమండ్ జూబ్లీలో తండ్రి సమానంగా డైమండ్ గా అవ్వాల్సిందే అని. మరి ఈ సంకల్పం ఉందా లేక ఆలోచించాలా? ఆలోచించాలంటే ఆలోచించుకోండి! కానీ నంబరు వెనుక లభిస్తుంది. నానుడి కూడా - ఎవరు చేస్తే వారు పొందుతారు అని ఉంది. ఎవరు ఆలోచిస్తే వారు పొందుతారు అని కాదు కదా! సంకల్పాలను అయితే చాలా బాగా చేస్తారు. బాప్ దాదా కూడా అవి చదివి, విని సంతోషపడతారు కానీ ఈ రావణుడి వస్తువునేదైతే దాచిపెట్టుకున్నారు కదా, అది మనస్సును యజమానిగా అవ్వనివ్వదు. నా అలవాటు, నా స్వభావము, నా సంస్కారము, నా నేచర్ - ఈ రావణుడి ఆస్తినంతటినీ మీతో పాటు హృదయంలో పెట్టుకుంటే, ఇక మనోభిరాముడు ఎక్కడ కూర్చుంటారు! రావణుడి ఆస్తిపై కూర్చోవాలా! అందుకే ఇప్పుడు వీటిని తీసేసెయ్యండి.

'నాది' అన్న పదాన్ని ఉపయోగిస్తున్నప్పుడు - నా స్వభావము లేక నా నేచర్ ఏమిటి అన్నది గుర్తు చేసుకోండి. మనస్సు గురించి ప్రపంచంలోనివారు కూడా - ఇది గుర్రం వంటిది, చాలా పరుగెడుతుంది మరియు వేగంగా పరుగెడుతుంది అని అంటారు కానీ మీ మనస్సు పరుగు పెట్టాలా? మీ విషయంలో శ్రీమతమనే కళ్ళెము దృఢంగా ఉంది. ఒకవేళ కళ్ళెము సరిగ్గా ఉంటే ఎటువంటి అలజడి కలగదు. కానీ చేస్తున్నది ఏమిటి? బాప్ దాదా చూస్తూ ఉంటారు కదా, అప్పుడు నవ్వు కూడా వస్తుంది. సవారీని నడుపుతూ ఉంటారు, కళ్ళెము చేతిలో ఉంది కానీ ఒకవేళ నడుస్తూ-నడుస్తూ ఉండగా కళ్ళెమును పట్టుకున్నవారి బుద్ధి లేక మనస్సు ఏదైనా సైట్-సీన్ (దారిలోని దృశ్యము) వైపు వెళ్ళినట్లయితే ఏమవుతుంది? కళ్ళెము లూజ్ అవుతుంది! మరియు కళ్ళెము లూజ్ అయిందంటే మనస్సు తప్పకుండా చంచలత్వం చేస్తుంది. కనుక శ్రీమతమనే కళ్ళెమును సదా మీ లోపల స్మృతిలో ఉంచుకోండి. ఎప్పుడైనా ఏదైనా విషయం జరిగితే, మనస్సు చంచలమైతే శ్రీమతమనే కళ్ళెమును టైట్ చేయండి. అప్పుడు ఏమీ అవ్వదు. ఇక గమ్యానికి చేరుకుంటారు. శ్రీమతము అనేది ప్రతి అడుగు కొరకు ఉంది, శ్రీమతము అంటే కేవలం బ్రహ్మచారిగా అవ్వండి అన్నది మాత్రమే కాదు. ప్రతి కర్మ కొరకు శ్రీమతము ఉంది. నడవటము, తినటము, తాగటము, వినటము, వినిపించటము - అన్నింటికీ శ్రీమతము ఉంది. ఉందా, లేదా? మీరు పరచింతన చేస్తున్నారనుకోండి, అది శ్రీమతమా? శ్రీమతాన్ని ఢీలా చేస్తే చంచలమవ్వటానికి మనస్సుకు అవకాశం లభిస్తుంది. ఇక ఆ తర్వాత అదే అలవాటైపోతుంది. కావున అలవాటు చేస్తున్నవారు ఎవరు? మీరే కదా! అందుకే ముందు మనస్సుకు రాజుగా అవ్వండి. చెక్ చేసుకోండి - ఈ మంత్రి లోలోపలే తన రాజ్యాన్ని అయితే స్థాపించుకోవటం లేదు కదా. ఏ విధంగా ఈ రోజుల్లోని రాజ్యంలో వేరే గ్రూపును తయారుచేసుకుని పవర్ లోకి వస్తారు మరియు ముందు ఉన్నవారిని కదిలించేందుకు ప్రయత్నం చేస్తారు. ఈ మనస్సు కూడా అలానే చేస్తుంది, బుద్ధిని కూడా తనదిగా చేసుకుంటుంది, నోటిని, చెవులను అన్నింటినీ తనవిగా చేసుకుంటుంది. కనుక ప్రతి రోజూ చెక్ చేసుకోండి, సమాచారాన్ని అడగండి - ఓ మనస్సు అనే మంత్రి, నీవు ఏం చేసావు? ఎక్కడా మోసగించలేదు కదా? లోలోపలే గ్రూపును తయారుచేసుకుని మిమ్మల్ని రాజుకు బదులుగా బానిసగా చేయవచ్చు! ఆ విధంగా జరగకూడదు. చూడండి, బ్రహ్మాబాబా ఆదిలో ప్రతి రోజూ ఈ దర్బారును పెట్టేవారు, అందులో సహయోగీ సహచరులందరినీ సమాచారం అడిగేవారు, ఆదిలో బ్రహ్మాబాబా యొక్క రోజువారీ దినచర్య ఇది. విన్నారు కదా? మరి బ్రహ్మాబాబా కూడా శ్రమించారు కదా! అటెన్షన్ పెట్టారు కావుననే స్వరాజ్యాధికారిగా మరియు విశ్వ

రాజ్యాధికారిగా అయ్యారు. శివబాబా అయితే ఎలాగూ నిరాకారుడే, కానీ బ్రహ్మాబాబా అయితే మీ వలె మొత్తము జీవితమంతా పురుషార్థం చేసి ప్రారబ్ధాన్ని ప్రాప్తి చేసుకున్నారు. కనుక బ్రహ్మాబాబాను ఫాలో చేయండి. ఈ మనస్సు చాలా చంచలమైనది మరియు చాలా వేగవంతమైనది, ఒక్క సెకెండులో మిమ్మల్ని మొత్తము విదేశాలన్నీ తిప్పి తీసుకురాగలదు. కావున ఏం విన్నారు? బాలకులు మరియు యజమానులు. బాలకులుగా అయితే అయిపోయాము, వారసత్వమైతే లభించేసింది అని ఇందులోనే సంతోషపడడం కాదు, ఒకవేళ వారసత్వానికి యజమానులుగా అవ్వలేదంటే ఆ బాలక స్థితి ఏమైనట్లు? బాలకులు అంటేనే యజమానులు అని అర్థము. కానీ స్వరాజ్యానికి కూడా యజమానులుగా అవ్వండి. కేవలము వారసత్వాన్ని చూసి సంతోషపడకండి, స్వరాజ్యాధికారులుగా అవ్వండి. కనుపాప ఇంత చిన్ననిది, అది కూడా మోసం చేసేస్తుంది. యజమానులుగా అవ్వలేదు కాబట్టే మోసం చేస్తుంది. బాప్ దాదా పిల్లలందరినీ స్వరాజ్యాధికారి రాజులుగా చూడాలని కోరుకుంటున్నారు. అధికారులు అనేవారు ఆధీనులుగా ఉండరు. అర్థమైందా? ఏమవుతారు? బాలకులు మరియు యజమానులు. రావణుడి వస్తువునైతే ఇక్కడ హాల్ లోనే విడిచిపెట్టి వెళ్ళండి. ఇది తపస్యా స్థానము కదా. మరి తపస్యను అగ్ని అని అంటారు. కావున అగ్నిలో అంతమైపోతుంది.

బాప్ దాదా చూసారు - పిల్లలకు ఇప్పటికీ రావణుడిపై ప్రేమ ఉంది. మనస్సులో కోరుకోరు కానీ అలా ఉండిపోయింది. ఇప్పుడు దీనిని సమాప్తం చెయ్యండి. టీచర్లు ఏం చేస్తారు? ఇక్కడే విడిచిపెట్టి వెళ్తారా లేక ట్రైన్ లో నుండి విసిరేస్తారా? ఎందుకంటే 63 జన్మల పాత వస్తువు కావున కాస్త ప్రీతి అయితే ఉంటుంది. పాండవులు ఏం చేస్తారు? ఇక్కడే విడిచిపెట్టి వెళ్తారా లేక కింద ఆబూ రోడ్ లో విడిచిపెడతారా? ఇక్కడే విడిచిపెట్టి వెళ్ళండి. విడిచిపెట్టడానికి సిద్ధముగా ఉన్నారా? సరే అని ఢీలా-ఢీలాగా అంటున్నారు. బాప్ దాదా ప్రతి రోజు పిల్లల విషయాలు ఏవో ఒకటి చెక్ చేస్తూ ఉంటారు. మరి మీరు కూడా చెక్ చేసుకుంటేనే కదా ఛేంజ్ (పరివర్తన) అవుతారు!

అచ్ఛా, ఈ అవకాశమైతే అదనంగా లభించింది. కొత్తవారికైనా లేక పాతవారికైనా, అకస్మాత్తుగా ఈ లాటరీ లభించింది. అకస్మాత్తుగా లభించే లాటరీకి మహత్త్వము ఉంటుంది. మరి ఈ లాటరీని సదా ప్రాక్టికల్ కర్మలలోకి తీసుకొస్తూ పెంచుతూ ఉండండి. ఎంతగా స్వయము పట్ల మరియు ఇతరుల పట్ల కార్యములో వినియోగిస్తారో, అంతగా పెరుగుతూ ఉంటుంది. కనుక పెంచుతూ ఉండండి, ఈ లాటరీ రోజును మర్చిపోకండి, గుర్తుంచుకోండి.

నలువైపులా ఉన్న బాలకులు మరియు యజమానులు అనే డబుల్ అధికారాన్ని తీసుకునే శ్రేష్ఠ ఆత్మలకు, సదా స్వరాజ్యాధికారులుగా అయ్యి తమ రాజ్యాన్ని నడిపించే భాగ్యవంతులైన ఆత్మలకు, సదా తండ్రి సంస్కారాలే నా సంస్కారాలు అన్న ఈ విధి ద్వారా సేవలో ముందుకు వెళ్ళే శ్రేష్ఠ సేవాధారీ ఆత్మలకు బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు నమస్తే.

వరదానము:- బ్రాహ్మణ జీవితములో సంతోషము అనే వరదానాన్ని సదా స్థిరంగా ఉంచుకునే మహాన్ ఆత్మా భవ

బ్రాహ్మణ జీవితములో సంతోషమే జన్మ సిద్ధ అధికారము, సదా సంతోషముగా ఉండటమే మహానత. ఎవరైతే ఈ సంతోషమనే వరదానాన్ని స్థిరంగా ఉంచుకుంటారో వారే మహానులు. అందుకే సంతోషాన్ని ఎప్పుడూ పోగొట్టుకోకండి. సమస్య వస్తుంది మరియు పోతుంది కానీ సంతోషము పోకూడదు ఎందుకంటే సమస్య అనేది పర స్థితి, వేరే వైపు నుండి వచ్చింది, అదైతే వస్తుంది మరియు పోతుంది. సంతోషము అనేది మీ వస్తువు, స్వయం యొక్క వస్తువును సదా తమతోపాటు పెట్టుకుంటారు, అందుకే శరీరము పోయినా గానీ సంతోషము పోకూడదు. సంతోషముతో శరీరము పోయినా గానీ మరింత గొప్పది మరియు కొత్తది లభిస్తుంది.

స్లోగన్:- బాప్ దాదా యొక్క హృదయపూర్వకమైన అభినందనలను తీసుకోవాలంటే అనేక విషయాలను చూడకుండా, అలసట లేని సేవలో ఉపస్థితులవ్వండి.